గొల్ల రాజు పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కార్యకర్త కుటుంబానికి ఆల పరామర్శ

మూసాపేట, మే 14 : మండల కేంద్రానికి చెందిన గొల్లరాజు (51) సోమవారం ఎంపీ ఎన్నికల్లో భాగంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రచారం చేసి మంగళవారం ఆకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం రాజు పార్థివదేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి పార్టీ తరపున అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహయాదవ్, మాజీ సర్పంచ్ భాస్కర్‌గౌడ్‌తోపాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ టౌన్, మే 14: విద్యుదాఘాతంతో మరణించిన రైతు కుటుంబాన్ని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం ఉదయం పరామర్శించారు. ఆ వివరాలు.. మక్తల్‌లో టీవీఎస్ షోరూం నిర్వహిస్తున్న చింతరేవుల ప్రవీణ్‌గౌడ్, ప్రమాదవశాత్తు సోమవారం రాత్రి విద్యుదాఘాతంతో మరణించడంతో కుటుంబ సభ్యులు మక్తల్ ప్రభుత్వ దవాఖానకు తీసుకురాగా, అప్పటికే వ్యక్తి మరణించాడని వైద్యులు నిర్ధారించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మంగళవారం ఉదయం మక్తల్ ప్రభుత్వ దవాఖానకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే మరణించాడని కుటుంబ సభ్యులు ఆరోపించడంతో, ఆ శాఖ అధికారులను ఎమ్మెల్యే పిలిపించి, మృతుని కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఆదేశించారు. ఈ విషయాన్ని తమ ఉన్నతాధికారులకు తెలియజేసి, ప్రభుత్వం నుంచి సహాయం అదేలా చూస్తామని చెప్పారు. అనంతరం మృతదేహానికి మక్తల్ ప్రభుత్వ దవాఖానలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఘనంగా మహర్షి భగీరథ జయంతి

నారాయణపేటలో భగీరథునికి పూజలు చేస్తున్న జిల్లా అధికారులు

నారాయణపేట టౌన్/ధన్వాడ, మే 14: పట్టణంలోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో మంగళవారం మహర్షి భగీరథ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి కృష్ణమాచారి భగీరథుని చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం భగీరథుని జీవిత చరిత్రను వివరించారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి సుదర్శన్, కార్యాలయ సిబ్బంది ముస్తఫా, నరేశ్, శివ, రాము, మణికంఠ పాల్గొన్నారు. ధన్వాడ మండలం కంసాన్‌పల్లిలో సగర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహర్షి భగీరథ జయంతి నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నర్సింహులు, శివరాజ్, విజయ్‌కుమార్, వెంకటయ్య, నారాయణ, రాములు, శంకర య్య, పరందాములు, శంకర్, రాజు, సాంబశివుడు, వెంకటయ్య, భాస్కర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.154 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS
Br.Mahabubnagar. And ... Disputant
A. Badhru Nayak and others ... Opponents
To
NOTICE
1) A. Badhru Nayak S/o A. Dhevuja Nayak, aged 49 years, Occ: Police Constable (ITB.P), O/o 56th Betalion Visakapatnam, Police Station, Andrapradesh, R/o H.No.5-82/B, Mansurpally Thanda (V), Gandeed (M), Mahabubnagar (D).
2) K. Hanmya S/o K. Manikya Nayak, aged 38 years, Occ: A.R. Head Constable - 6437, (Emp. No.1467548), O/o Gachibowli Police Station, Cyberabad, Rangareddy (D), R/o H.No.5-56, Mansurpally Thanda (V), Gandeed (M), Mahabubnagar
3) A. Gonya Naik S/o A. Bhojya Naik, aged 45 years, Occ: A.R.Head Constable - 3030, (Emp. No.1415155), O/o Gachibowli Police Station, Cyberabad Ranga Reddy (D), R/o H.NO.4-165/B, Om nagar colony, Rajendra Nagar, Rangareddy Dist.
4) M. Naya naik S/o M. Rukya Nayak, aged 33 years, Occ: Police Constable (No.2147), O/o Koilkonda Police Station (V&M), Mahabubnagar (D), H.No.1-4/3, Chandra naik thanda (V), Maddur (M), Narayanapet (D). ...Opponents
Claim for Recovery of Rs.11,99,825/- (Rupees Eleven Lakhs Ninety Nine Thousand Eight Hundred Twenty Five Only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **25-05-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.153 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS
Br.Mahabubnagar. And ... Disputant
V. Rajitha and others ...Opponents
To
NOTICE
1. V. Rajitha D/o V. Gopal, aged 30 years, Occ: Business, R/o H.No.1-7-83/01/C, Monapagutta, Mahabubnagar town & Dist.
2. B. Lalappa, S/o B. Pullaiah, aged 40 years, Occ: Real Estate Business & Private School, R/o H.No.3-1, Damayapally (V), Koilkonda (M), Mahabubnagar (D).
5. V. Kurumaiah, S/o V. Chendrayudu, aged 52 years, Occ: Village Revenue Office, R/o Tahsil Office at Boothpoor (V&M), Mahabubnagar (D), R/o H.No.3-115/1, Ponnakal (V), Mahabubnagar (D). ..Opponents
Claim for Recovery of Rs.7,98,792/- (Rupees, Seven Lakhs Ninety Eight Thousad Seven Hundred Ninty two Olny)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **25-05-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఈవీఎం స్ట్రాంగ్‌రూంల పరిశీలన

- పోలింగ్ కేంద్రాల నుంచి అర్ధరాత్రికి చేరుకున్న ఈవీఎంలు
- ఎన్నికల పరిశీలకుల సమక్షంలో సీల్
- కేంద్ర బలగాలు, పోలీస్ నిఘాలో బందోబస్తు

పీయూలో ఈవీఎంల స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న అధికారులు షెవాంగ్, రవినాయక్

మహబూబ్‌నగర్, అర్బన్, మే14: మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే కొడంగల్, నారాయణపేట, మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర, షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలన్నింటినీ పీయూలోని ఎగ్జామినేషన్ బ్రాంచ్, లైబ్రరీ బ్లాక్, భవనాల్లో ఆయా నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచోభూటియా సమక్షంలో, రాజకీయ పార్టీల ప్రతినిధుల, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి రవినాయక్, ఎస్పీ హర్షవర్ధన్ ఆధ్వర్యంలో ఈవీఎంలను భద్రపరిచారు. స్ట్రాంగ్ రూంలను పూర్తిగా కేంద్ర బలగాల, పోలీస్ భద్రతలో ఉంచారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ ముగిసిన తర్వాత అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఈవీఎంలు మంగళవారం ఉదయం వరకు పీయూ చేరుకోగా వాటన్నింటినీ స్ట్రాంగ్ రూంలో ఉంచి ఎన్నికల పరిశీలకుల సమక్షంలో వాటికి సీల్ వేశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో కోటమైసమ్మ బోనాలు

భూత్పూర్, మే 14 : మండలంలోని గోప్లాపూర్‌లో మంగళవారం కోట మైసమ్మ పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల గుండా వేపాకు తోరణాలను కట్టి, మహిళలు అందంగా బోనాలను అలంకరించుకొని డోలు, డప్పు వాయిద్యాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు సత్యనారాయణ, శ్రీనివాసులు, రవీందర్, మల్లేశ్, శ్రీశైలంతోపాటు గ్రామ మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గోప్లాపూర్‌లో బోనాలతో ఊరేగింపుగా బయలుదేరిన మహిళలు

నిందితుడికి పదేండ్ల జైలుశిక్ష

నారాయణపేట, మే 14: వ్యక్తి మృతికి కారణమైన నిందితునికి పదేండ్ల జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ తీర్పునిచ్చారు. ఆ వివరాలు.. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్‌నగర్‌కు చెందిన హనుమంతు 2019లో ఫిబ్రవరి 26న తన బంధువులతో కలిసి నారాయణపేట మండలంలోని లింగంపల్లి జాతరకు వచ్చాడు. ఈ సందర్భంగా విందులో పాల్గొన్న హనుమంతు, గతంలో మర్ల శ్రీను అనే వ్యక్తికి ఇచ్చి నడబ్బులను తిరిగి ఇవ్వాలని అడిగాడు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో మర్లశ్రీను, హనుమంతు ఛాతిపై రెండు, మూడు సార్లు గట్టిగా కొట్టాడు. అనంతరం అదేరోజు రాత్రి హనుమంతు హైదరాబాద్‌లోని తన ఇంటికి వెళ్లిపోయాడు. చాతిలో నొప్పిగా ఉందని భార్య లక్ష్మితో చెప్పాడు. మరుసటి రోజు నొప్పి ఎక్కువకావడంతో అతన్ని భార్య అపోలో హాస్పిటల్‌కు తీసుకెళ్లగా అప్పటికే హనుమంతు మృతి చెందాడని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై భార్య లక్ష్మి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఘటన పేట మండల పరిధిలో జరిగిందని కేసును ఇక్కడికి బదిలీ చేశారు. అప్పటి ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేయగా, సీఐ సంపత్‌కుమార్ చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ప్రస్తుత ఎస్సై వెంకటేశ్వర్లు, సీఐ శివశంకర్ ఆదేశాల మేరకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళీ కృష్ణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప మంగళవారం కోర్టులో వాదనలు వినిపించారు. సాక్షుల వాదనలు విన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, మర్ల శ్రీనుకు పదేండ్ల కారాగార శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. ఈ కేసులోనూ పారదర్శకంగా విచారణ చేపట్టిన పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లను, కోర్టు డ్యూటీ అధికారులు బాలకృష్ణ, విజయ్‌కుమార్, అబ్దుల్, ఎండీ మీర్జాను ఎస్పీ యోగేశ్ గౌతమ్ అభినందించారు. త్వరలో వారికి రివార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

నిరుపయోగంగా వైకుంఠ ధామాలు

దహనానికి అవరోధంగా పల్లెల సంప్రదాయాలు

దేవరకద్ర, మే 14 : గత ప్రభుత్వం గ్రామాలల్లో చనిపోయినవారికి అంత్యక్రియలు నిర్వహించేందు కు ప్రతి గ్రామ సమీపంలో ప్రభుత్వ భూమి లేకుంటే గత ప్రభుత్వం రూపాయలు లక్షలు ఖర్చు చేసి వీటిని నిర్మింపచేసింది. అప్పట్లో గ్రామంలో ఎవరైన మృతి చెందితే మృతదేహాలకు దహన సంస్కారలు నిర్వహించేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేశారు. మండలంలోని 23 గ్రామలల్లోనూ వైకుంఠధామాల ఏర్పాటు జరిగింది. అయితే స్థానికులు అంతిమసంస్కారాల సమయంలో వీటిని వినియోగించెందుకు ఆసక్తి చూపడం లేదు. దీంతో గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా ఏర్పాటు చేసిన వైకుంఠధామాలు నిరుపయోగంగా ఉండటంతో అక్కడ కంపచేట్లు మొల్చిపోయాయి. ఈనేపథ్యంలో రూ కోట్లు వృథా అయ్యాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. చాలా గ్రామాలల్లో ఎక్కువ శాతం దహనం చేసే సంప్రదాయం లేదు. దీంతో ఎక్కువ మంది పూడ్చిపెట్టడానికే ప్రాధాన్యతనిస్తున్నారు. ఇప్పటికి గ్రామాలల్లో చాలా మంది చెరువు కట్ట, వాగులో సమీపంలో, మరికొంత మంది తమ వ్యక్తి గత వ్యవసాయ పొలాల దగ్గర దహన సంస్కారలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వైకుంఠధామాల దగ్గర అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన వైకుంఠదామాం ఉపయోగంలోకి తీసుకోకపోవడంతో దగ్గర మొత్తం కంపచేట్లు మొల్చిపోయాయి.

దేవరకద్రలోని వైకుంఠధామం

నత్తనడకన అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు

- ముంచుకొస్తున్న గడువు
- ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు

కుమ్మరిగడ్డతండాలో అమ్మ ఆదర్శ పనులు ప్రారంభిస్తున్న నోడల్ అధికారి నాగ్యానాయక్(ఫైల్)

నవాబ్‌పేట, మే 14: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఇటీవల నూతనంగా ప్రారంభించిన అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం పనులు ఆదిలోనే హంస పాదు చందంగా మారాయి. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అన్ని మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన పథకానికి ఇంకా ముందడుగు పడటంలేదు. మండలం లో 56 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు చేపట్టాలని సంబంధిత ఉన్నతాధికారు లు ఉపాధ్యాయులకు పదిరోజుల క్రితమే ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో విద్యుత్, మంచినీటి వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు, భవన రిపేర్లు, చేపట్టాలని ఆదేశించారు. పనులు జూన్ 5వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. చేపట్టిన పనులకు ఆయా హెచ్ఎంల ఖాతాలో డబ్బులు జమ చేస్తామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కానీ ఇప్పటివరకు కాకర్జాల, పోమాల, మొరంబాయి, కొండాపూర్, హజిలాపూర్, కుమ్మరిగడ్డతోపాటు మరో మూడునాలుగు పాఠశాలల్లో మాత్రమే పనులు ప్రారంభమయ్యాయ. మిగతా పాఠశాలల్లో నేటికీ పనులు ప్రారంభం కాలేదు. సంబంధిత విద్యాశాఖాధికారుల పర్యవేక్షణ లేకపోవడం కారణంగానే ఉపాధ్యాయులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పనులు చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై మండల నోడల్ అధికారి నాగ్యానాయక్‌ను వివరణ కోరగా, కొన్ని పాఠశాలల్లో కరెంట్ పనులు పూర్తి కావస్తున్నాయని, మిగతా పనులు చేయాల్సి ఉందన్నారు. పనుల విషయంలో కొందరు హెచ్ఎంలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారిలో మార్పు రాకపోతే చర్యలు తప్పవన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో వందశాతం ఉత్తీర్ణత

పాలమూరు, మే 14 : పదో తరగతి ఫలితాల్లో ఎనుగొండలోని కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ సురేందర్ తెలిపారు. మొత్తం 500మార్కులకు గానూ విద్యార్థి శివకార్తీక్ 485 మార్కులతో జిల్లాలో రెండో ర్యాంకు సాధించారని, అలాగే అలివేరి కీర్తి 478, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో శివకార్తీక్, సాయి హర్ష 100కు 100 మార్కులు సాధించారని తెలిపారు. అదేవిధంగా 10వ తరగతిలో 34ఏ-వన్ గ్రేడ్‌లు, 53 ఏ2 గ్రేడ్‌లు, 67బీ1 గ్రేడ్‌లు, 59 బీ2 గ్రేడ్‌లు వచ్చాయని తెలిపారు. పదిలో 84మంది విద్యార్థులు, 12వ తరగతిలో 17మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

అడ్మిషన్లు ప్రారంభం

నేటి నుంచి 11వ తరగతిలో చేరేందుకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, అందుకు స్టేట్ బోర్డ్ సీబీఎస్ఈ 10వ తరగతిలో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపీసీ, బైపీసీలో 40సీట్లు మాత్రమే ఉన్నాయని, పదో తరగతి మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తారని తెలిపారు.

మండల కాంప్లెక్స్ పనులు ముందుకు సాగేనా?

- 4 నెలలుగా నిలిచిన పనులు
- నిధులు మంజూరైనా ముందుకు సాగని వైనం

మరికల్, మే 14: గత కేసీఆర్ సర్కారులో నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా రూ.7కోట్లు వెచ్చించి మరికల్ మండల కాంప్లెక్స్ నిర్మాణం పనులు ప్రారంభించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత నియోజకవర్గంలో మాత్రమే ఇలాంటి మండల కాంప్లెక్స్ ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల నాటి వరకు పనులు చకచకా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం మారడంతో కంట్రాక్టర్ పనులు చేయలేక వదిలేశారు. మండల కాంప్లెక్స్ భవనం పనులు త్వరగా చేపడితే ప్రజలకు అనుకూలంగా ఉంటుందని ప్రజలు భావించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పనులు నిలిపివేశారు. దీంతో పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. త్వరగా పూర్తి చేసి, దీనిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

అసంపూర్తిగా మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులు

జోరుగా క్రయవిక్రయాలు

- క్వింటా రూ.2,349 ధర పలికిన ఆర్ఎన్ఆర్

జడ్చర్ల, మే 14: బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు జోరుగా సాగాయి. ఆర్ఎన్ఆర్ రకం ధాన్యం 5,684 క్వింటాళ్లు రాగా, క్వింటా అత్యధికంగా రూ. 2,349ధర పలికింది. కనిష్ఠంగా రూ.1,900, మధ్యస్తంగా రూ.2,066 పలికింది. 30క్వింటాళ్ల హంసరకం ధాన్యం అమ్మకానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.1909ధర పలికింది. 24క్వింటాళ్ల వేరుశనగ అమ్మకానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.6,770, కనిష్ఠంగా రూ.3,829, మధ్యస్తంగా రూ.6,770 ధర పలికింది. అదేవిధంగా మార్కెట్‌కు 12క్వింటాళ్ల ఆముదాలు అమ్మకానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.5,527ధర పలికింది. అదేవిధంగా మార్కెట్‌కు 1,235 క్వింటాళ్ల మొక్కజొన్న అమ్మకానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.2,274, 9 క్వింటాళ్ల జొన్నలు అమ్మకానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.4,877 ధర పలికింది.

రూ. 2,439 ధర పలికిన సోనా మసూరి

నారాయణపేట టౌన్, మే 14: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం 4,212 క్వింటాళ్ల సోనా ధాన్యం విక్రయానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.2,439, కనిష్ఠంగా రూ.1,316 ధర పలికింది. 36 క్వింటాళ్ల హంసరకం ధాన్యం విక్రయానికి రాగా క్వింటా గరిష్ఠంగా రూ.1,890, కనిష్ఠంగా రూ.1,740, అలాగే 10 క్వింటాళ్ల జొన్నలు విక్రయానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.4,250, కనిష్ఠంగా రూ.4,150 పలికాయి. 3 క్వింటాళ్ల పెసలు విక్రయానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.7,800, కనిష్ఠంగా రూ.7,500 ధర పలికిందని యార్డు సూపర్‌వైజర్ లక్ష్మణ్ తెలిపారు.

జడ్చర్లలో పోలింగ్ 76.92శాతం

జడ్చర్ల, మే 14: జడ్చర్ల నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన పోలింగ్ 76.92శాతం నమోదైందని ఎన్నికల అధికారులు తెలిపారు. సోమవా రం ఉదయం 7 నుంచి సాయంత్రం 6గంట ల వరకు ఎన్నికల పోలింగ్ నిర్వహించడం జరిగింది. జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం 2,22,838 మం ది ఓటర్లు ఉండగా అందులో 1,73, 634మం ది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అంటే దాదాపు 49,204మంది ఓటర్లు ఓటును వేయలేదు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

మూసాపేట(అడ్డాకుల), మే 14 : అడ్డాకుల గ్రామానికి చెందిన మునగాల జకరయ్య(53) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతని స్నేహితులు 1989-90 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు జకరయ్య కుటుంబానికి రూ.11వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా స్థానిక జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు కెంచె చంద్రశేఖర్, దానియెలు, లక్ష్మినర్సింహాయాదవ్, కేబీ సత్యం, నేతాజీ రమేశ్, పాలెం యోహాను, రాజుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శివదేవాచారి, అచ్యుతారెడ్డి, ప్రభాకర్ ఉన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, మే 14: 2024-25 విద్యా సంవత్సరానికి గానూ జిల్లాలోని కార్పొరేట్ ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులచే దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కన్యాకుమారి మంగళవారం ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 7.0 జీపీఏకుపైగా సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. ఆసక్తి గల విద్యార్థులు www.epass.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఈనెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

పాలమూరు, మే14: మహబూబ్‌నగర్‌లోని వెంకటేశ్వరకాలనీ ఫీడర్, లక్ష్మీనగర్‌కాలనీ ఫీడర్ నిర్వహణ, మరమ్మతుల కారణంగా బుధవారం వెంకటేశ్వరకాలనీ సాయిబాబా గుడి ఏరియాలో ఉదయం 7 నుంచి 9గంటల వరకు, అదే విధంగా లక్ష్మీనగర్‌కాలనీ, రూరల్ పోలీస్ స్టేషన్ ఏరియాలో, పద్మావతి కాలనీ ఏరియాలో ఉదయం 9 నుంచి 11గంటల వరకు, 11కేవీ ఇండస్ట్రియల్ ఫీడర్ కింద ఇండస్ట్రియల్ ఏరియా, ప్రేమ్‌నగర్, సద్దలగుండు ఏరియాలో 11 నుంచి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మూడవ టౌన్ ఏఏఈ భగవంతయ్య తెలిపారు. ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

ఎన్టీఆర్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

మహబూబ్‌నగర్ అర్బన్, మే 14 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల టీఎస్ కేసీ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో పిరమిడ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు ఉద్యోగ మేళా నిర్వహించారు. మేళాలో కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థినులకు డిగ్రీతోపాటు ఉద్యోగాన్ని కల్పించాలనే సదుద్దేశంతో ఈ ఎంపికలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలను రెండు రోజుల్లో కళాశాలకు అందిస్తామని హెచ్ఆర్ సభ్యులు భావన తెలిపారు. కార్యక్రమంలో పిరమిడ్ ఫైనాన్స్ లిమిటెడ్ టాస్క్‌కన్వీనర్ సిరాజుద్దీన్, ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ కేశవర్ధన్‌గౌడ్, కోకన్వీనర్ రాజవర్ధన్‌రెడ్డితోపాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు విస్తరిస్తాం

నూతన కమిటీ సభ్యులను సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ సీనియర్ నేతలు

ఊట్కూర్, మే 14: లయన్స్ క్లబ్ సేవలను ప్రతి గ్రామానికి విస్తరింపజేస్తామని ఊట్కూర్ లయన్స్ క్లబ్ సీనియర్ మెంబర్ ఆత్మారాం అన్నారు. మంగళవారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎల్కోటి జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన మాజీ సర్పంచ్ సూర్యప్రకా